హిందీ టీచర్ రాజారత్నం మృతికి సంతాపం

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి మండలం గౌరీపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ హిందీ టీచర్ బడుగు రాజారత్నం మృతికి ఓల్డ్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో గ్రామంలో అన్ని స్కూల్స్ లో మౌనం పాటించి సంతాపాన్ని తెలియచేశారు. తొలుత వినాయకవిజయ్ అధ్యక్షతన సంతాప సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు ముప్పన సుధీర్, సందీప్, ఓల్డ్ స్టూడెంట్స్ దుగ్గిరాజు, నారాయణ, స్టాలిన్, కిరణ్‌కుమార్, ఆకాష్ సిద్ధు, జగదీష్, రాము, చింటు పాల్గొన్నారు.

ప్రయాణికులకు తప్పని తిప్పలు

- బస్ షెల్టర్లు లేక ఇబ్బందులు
- ఉన్నవాటిలో వసతులు కరువు
- ఎండ, వానల్లోనే బస్సుల కోసం పడిగాపులు

చెక్‌పోస్టు సెంటర్లో షెల్టర్ లేక షాపుల వద్ద పడిగాపులు కాస్తున్న ప్రయాణికులు

ప్రజాశక్తి - గోపాలపురం

ఆర్‌టిసి ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. బస్సు షెల్టర్లు లేక మండుటెండలో, వర్షాల్లో రోడ్డుపైనే పడిగాపులు కాయాల్సిన పరిస్థితి. నియోజకవర్గ కేంద్రమైన గోపాలపురంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఎండకు, వర్షాలకు తలదాచుకోవడానికి దిక్కులేక ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. నలుమూలల నుంచి మండల కేంద్రం అయిన గోపాలపురంలోని మండల కార్యాలయాలకు, ఆసుపత్రులకు, పాఠశాలలకు నిత్యం వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. దీనికి తోడు మండలం నుంచి ఇతర మండలాలు, దేవరపల్లి, రాజమహేంద్రవరం, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, ఏలూరు, పట్టణాలకు విద్యార్థులు చదువుల నిమిత్తం ప్రతి రోజూ వెళ్తుంటారు. ఉద్యోగులు, ఆస్పత్రులు, ఇతర అవసరాలపై దూర ప్రాంతాలకు వెళ్లేవారు గోపాలపురం నుండే వెళ్లాల్సి వస్తుంది. గోపాలపురంలో ప్రధానంగా చెక్ పోస్ట్ సెంటర్, బస్టాండ్ సెంటర్, దుర్గమ్మ గుడి వద్ద బస్సులు ఎక్కుతుంటారు. చెక్‌పోస్ట్ సెంటర్లో కనీసం నిలవ నీడ లేక ప్రజలు గంటల తరబడి బస్సుల కోసం నిరీక్షిస్తున్నారు. గోపాలపురంలో ఒక చిన్నపాటి బస్సు షెల్టర్ మాత్రమే ఉంది. ఐటిసి కంపెనీ వారు 1999లో ఈ బస్సు షెల్టర్‌ను ఏర్పాటు చేశారు. దీని నిర్వహణ లేక ప్రస్తుతం ఇది అధ్వాన్నంగా తయారైంది. దూరప్రాంతాలకు వెళ్లేవారు గంటల కొద్దీ బస్సుల కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి. ఈ సమయంలో మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడంతో విద్యార్థినులు, మహిళలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రకరకాల ఛార్జీల పేరుతో ప్రయాణికుల నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్న ప్రభుత్వం, ఆర్‌టిసి ప్రయాణికులకు మాత్రం కనీస వసతులను కల్పించకపోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

మరో సెంటర్లో బస్టాండ్ ఉన్నప్పటికీ కనీస సౌకర్యాలు లేవు. తాగునీటి సదుపాయం గాని, మరుగుదొడ్డి గాని లేక నిరుపయోగంగా మారింది. ప్రస్తుతం ఈ బస్టాండ్‌లో యాచకులు ఉంటున్నారు. పలువురు యాచకులు సైతం ఇదే బస్టాండ్‌లో ఉంటూ మృతి చెందిన సంఘటనలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. బస్టాండ్ అనుకుని పెద్ద డ్రైనేజ్ వెళ్లడంతో దుర్గంధం భరించలేక పోతున్నట్లు తెలిపారు. డ్రెయినేజీపై వేసిన బల్లలు సక్రమంగా లేకపోవడంతో వృద్ధులు షెల్టర్ లో కూర్చునేందుకు వెళ్లలేక పోతున్నామని తెలిపారు. బస్సు షెల్టర్ నిర్మించినప్పటి నుండి ఇప్పటివరకు కనీసం వాటిని శుభ్రపరచిన దాఖలాలు లేవని, మందుబాబులకు నిలయంగా మారాయని స్థానికులు చెబుతున్నారు. రాత్రి సమయంలో లైట్లు లేకపోవడంతో కొందరు ఓపెన్ బార్‌గా దీన్ని వినియోగించుకుంటున్నారని తెలిపారు. బస్‌షెల్టర్ రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు, ఇతర బ్యానర్లను కట్టుకోవడానికి మాత్రమే ఉపయోగిస్తున్నారు.

పుస్తకాల బ్యాగులతో బస్సుల కోసం ఎదురు చూస్తున్న విద్యార్థినులు

వసతులు ఏర్పాటు చేయాలి

మండలంలో తగిన వసతులతో బస్టాండు, షెల్టర్లు ఏర్పాటు చేయాలి. బస్సుల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి. ఈ సమయంలో కాసేపు కూర్చోనేందుకు కూడా అవకాశం ఉండట్లేదు. మహిళల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. సాధారణ ప్రయాణికులతో పాటు పాఠశాల విద్యార్థులు కూడా బరువైన బ్యాగులు పట్టుకుని గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

-కె.దివ్య, నర్సింగ్ విద్యార్థిని, గోపాలపురం

బస్‌షెల్టర్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలి

బస్సు షెల్టర్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. ఎండ తీవ్రత, వర్షాలు వచ్చిన సందర్భాల్లో తలదాచుకునేందుకు దిక్కులేదు. చిరు వ్యాపారులు ఏర్పాటు చేసుకున్న కవర్ల కింద వేచి చూడాల్సిన దుస్థితి ఏర్పడింది. బస్టాండ్‌లో సౌకర్యాల కొరత, మరోవైపు కాలం చెల్లిన బస్సులతో నానా ఇబ్బందులు పడుతున్నాం. ఆర్‌టిసి ప్రయాణం అంటేనే అది సాహసంగా మారింది. అత్యవసర సమయంలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

-జె.సుచిత్ర, విద్యార్థిని, గోపాలపురం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

ఇసుక వాహనాలకు అనుమతి తప్పనిసరి

సమీక్షా సమావేశంలో కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఇసుక తరలింపునకు ఉపయోగించే వాహనాలకు జెసి అనుమతి తప్పని సరి అని కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. మంగళవారం డివిజన్, మండల స్థాయి అధికారులతో ఇసుక రవాణా, పిజిఆర్ఎస్, తదితర అంశాలపై జెసి ఎస్.చిన్న రాముడుతో కలిసి కలెక్టరు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడారు. జెసి జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి మాత్రమే బుకింగ్ పాయింట్ వద్దకు వాహనాలను అనుమతించాలన్నారు. ఆమేరకు ట్రిప్ షీట్ జారీ చేయాలన్నారు. ఇసుక పంపిణీలో ఎటువంటి అవకతవకలు లేకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించాలన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను పరిష్కారం కోసం అధికారులు కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న 492లో 490 అర్జీలను అధికారులు పరిశీలించినట్లు తెలిపారు. హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ వద్ద ఒక అర్జీ, బిక్కవోలు మండల్ సర్వేయర్ వద్ద నిన్నటి వరకు పెండింగ్‌గా చూపించిందన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో ఉన్న పిజిఆర్ఎస్ అర్జీలను పరిశీలించి పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఎల్ఎ పరిధిలోగా అర్జీలు పరిష్కారం తప్పనిసరి అన్నారు. రెవెన్యూ సంబంధ అర్జీలు విషయంలో రాష్ట్ర స్థాయి నుంచి నేరుగా పురోగతిపై పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయములో తహశీల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారులు చట్ట ప్రకారం ఆర్ఒఆర్ తదితర అంశాలపై పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం మండల స్థాయిలో ఏర్పాటు చేసిన త్రీ మ్యాన్ కమిటీ ద్వారా క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. పోలీసు, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మైన్స్, తదితర శాఖల అర్జీలు అత్యధికంగా ఉన్నట్లు తెలిపారు. ఇకపై పిజిఆర్ఎస్ పెండింగ్ అర్జీలపై ప్రతివారం ఆడిటింగ్ నిర్వహిస్తానని తెలిపారు. అదేవిధంగా జెసి, జిల్లా రెవెన్యూ అధికారి కూడా వివిధ అంశాలపై ఆడిటింగ్ చేస్తారని పేర్కొన్నారు. పెండింగ్ అర్జీలు పరిష్కారం కోసం క్షేత్ర స్థాయిలో వ్యక్తిగతం పరిశీలన చేసి, వాటికి పరిష్కారం కోసం ప్రతి ఒక్క అధికారి వ్యక్తిగత పర్యవేక్షణ తప్పనిసరి అని ఆదేశించారు. ఇందులో భాగంగా మండల స్థాయిలో ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, వాటిని పరిష్కారం కోసం కషి చేయాలన్నారు. సంస్థాగత లోపాలు ఉంటే వాటిపై దష్టి సారించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. రీఓపెన్ కాకుండా సమస్యల పరిష్కార మార్గాలు చూపాల్సి ఉంటుందన్నారు. మీ స్థాయిలో పరిష్కారం దిశగా కషి చేయని ఎడల జిల్లా స్థాయిలో తనిఖీలు నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, డివిజనల్ అభివద్ధి అధికారులు పి.వీణాదేవి, వి.శాంతా మణి, కలెక్టరేట్ ల్యాండ్ సూపరింటెండెంట్ ఎమ్‌డి.ఆలీ పాల్గొన్నారు.

ఐఆర్ ప్రకటించాలి

ప్రజాశక్తి- కడియం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఐఆర్ ప్రకటించాలని, 12వ పిఆర్‌సి విషయంలో చొరవ చూపించాలని, ప్రభుత్వం మేలు చేస్తుందనే ఆశతో, గట్టి నమ్మకంతో ఉద్యోగులు ఉన్నారని ఎపి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రవికుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా అప్పట్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి ఉద్యోగులకు మేలు చేశారన్నారు. తర్వాత జగన్ ప్రభుత్వం ఉద్యోగులకు రివర్స్ పిఆర్‌సితో తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఉద్యోగులు ఎన్నడూ లేనివిధంగా అణగదొక్కబడ్డారని, ఉద్యోగ సంఘాల నాయకులపై కేసులు, మెమోలతో ఇబ్బందులకు గురిచేశారన్నారు. ఎంతో ఆశ పెట్టుకున్న ఉద్యోగులకు ప్రస్తుత ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని, గత ప్రభుత్వ హయాంలో కొంతమంది ఉన్నతాధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి, కింది స్థాయి ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో చెల్లించాల్సిన సరెండర్ లీవ్ నగదు, జిపిఎఫ్, ఎపి జిఎల్ఐ క్లెయిమ్‌లను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా వెంటనే వచ్చే ఏర్పాటు చేయాలన్నారు.

గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

వినాయక చవితి సందర్భంగా వేసే మండపాలకు అనుమతులు తప్పని సరి అని కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్‌పి డి.నరసింహకిషోర్ స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్‌పి, జెసి, డిఆర్ఒలతోకలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడారు. వినాయక చవితి పండుగను అత్యంత జాగ్రత్తగా నిర్వహించే క్రమంలో మున్సిపల్, మండల స్థాయిలో అనుబంధ శాఖలతో సమావేశం నిర్వహించాల్సి ఉందన్నారు. ఆగస్టు 30లోగా సమావేశం నిర్వహించి మార్గదర్శకాలు సిద్ధం చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మార్గదర్శకాలు కచ్చితంగా పాటించడం, అనుమతుల కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో వ్యక్తిగతంగా హాజరై నిబంధనల అమలుపై పరిశీలన చేయాలన్నారు. ఎటువంటి ఘటనలు జరుగకుండా అధికారులు ముందస్తుగా సూచనలు ఇవ్వాలన్నారు. అధికారుల పర్యవేక్షణలో కమిటీ నిర్ణయం తీసుకుని అనుమతులు జారీ చేస్తుందని తెలిపారు. రెవెన్యు, పోలీస్, మున్సిపల్, పంచాయతీ, అగ్ని మాపక, మత్స్య శాఖ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, వైద్య ఆరోగ్య శాఖ, తదితర అధికారులతో కమిటీ ఏర్పాటు చేసుకుని దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి అనుమతి ఇవ్వాలన్నారు. నిమజ్జనం తేదీని ముందుగ తీసుకోవడం, నిమజ్జనం సందర్భంగా ఊరేగింపులో సమూహాన్ని పరిమితం చేయాలన్నారు. శబ్ద కాలుష్యం లేకుండా ప్రజలకు అసౌకర్యం కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఎస్‌పి డి.నరసింహకిశోర్ మాట్లాడుతూ, కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత నిర్వహిస్తున్న అతి పెద్ద వేడుక ఇది అన్నారు. శబ్ద కాలుష్యం లేకుండా మైక్ సెట్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. పెండాల్స్ వద్ద పోలీస్ పెట్రోలింగ్‌తో పాటు నిర్వాహకులు కూడా ఒకరిని అందుబాటులో ఉంచాలన్నారు. విగ్రహాలు నిమజ్జనం చేయడం కోసం ముందుగా సమయం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. లా అండ్ ఆర్డర్ కోసం సహకారం అందించాలన్నారు. అశ్లీల నృత్య ప్రదర్శనలు, కళా ప్రదర్శన లేకుండా చూడాల్సిన బాధ్యత ఆయా నిర్వహకులదే అన్నారు. డిఎస్‌పిలు వ్యక్తిగత పర్యవేక్షణ ద్వారా రూట్ మ్యాప్ సిద్ధం చేసి వివిధ మాధ్యమాల ద్వారా ప్రచారం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, డిఎస్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

ప్రజాశక్తి - కడియం

వేమగిరి నుంచి సామర్లకోట వెళ్లే ఆర్ అండ్ బి ప్రధాన రహదారి(కెనాల్ రోడ్డు)లో కడియం ప్రభుత్వ మత్స్య సంపద కేంద్రం వద్ద గల క్వారీ కాలువకు ఒక పక్క రక్షణ గోడ లేక ప్రమాదకరంగా దర్శన మిస్తుంది. గోదావరి తూర్పు డెల్టా ప్రధాన కాలువ రోడ్డు కింది భాగం నుంచి ప్రవహించు ఈ క్వారీ కాలువ కడియం ఆవ మీదుగా రాజవోలు చేరుకుంటుంది. ఈ రోడ్డు మీదుగా ప్రతి రోజు వందలాది వాహనాలు, వేలాది ద్విచక్రవాహనాలు, స్కూల్ బస్సులు, ఆటోలు తిరుగుతుంటాయి. ప్రతి రోజు స్థానిక పరిశ్రమాల్లో పెనిచేయు వందలాది మంది కార్మికులు రాకపోకలు కొనసాగిస్తారు. ప్రమాదం అంచున ప్రయాణాలు కొనసాగుతున్నాయి. భారీ వాహనాలు ఎదురు పడ్డ సందర్భాల్లో ద్విచక్ర వాహన దారులు, ప్రయాణికులు, తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. కొన్నేళ్లుగా ఇదే పరిస్థితులు కళ్ల ముందు కనిపిస్తున్నా సంబందిత అధికారులు కనీసం స్పందించిన దాఖలాలు లేవు. కడియం ఆవ రైతులు, రాజవోలు తదితర గ్రామాల ప్రజలు, రైతులు నిత్యం పగలు, రాత్రిళ్లు ఈ ప్రమాదం చెంతన రాకపోకలు కొనసాగిస్తారు. రైతులను దష్టిలో పెట్టుకుని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు లైన స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని ఆవ రైతులు కోరుతున్నారు. అలాగే సంబందిత అధికారులు తక్షణం స్పందించి ఏవిధమైన ప్రమాదాలు జరిగి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించకుండా శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాలని,

రెయిలింగ్ లేక ప్రమాదకరంగా ఉన్న ప్రాంతం

వెంటనే ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు, ప్రయాణికులు, కార్మికులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

సీజనల్ వ్యాధులు, శానిటేషన్‌పై కార్యాచరణ

ప్రజాశక్తి - దేవరపల్లి

సీజన్ వ్యాధుల నివారణ, శానిటేషన్ నిర్వహణపై కార్యాచరణను అధికారులు సిద్ధం చేశారు. దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఆధ్వర్యంలో శానిటేషన్‌పై సమావేశాన్ని నిర్వమించారు. మండల పరిషత్ అధ్యక్షులు కెవికె.దుర్గారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి దుర్గారావు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు అనుకున్నంత వేగవంతంగా జరగట్లేదన్నారు. దీనిపై గ్రామ కార్యదర్శి బాధ్యత తీసుకోవాలన్నారు ముఖ్యంగా గ్రామాల్లో తాగునీటి సరఫరాపై జాగ్రత్త వహించాలన్నారు. వాటర్ ట్యాంకులు క్లీనింగ్ చేయాలన్నారు. క్లోరినేషన్ ప్రక్రియ సజావుగా చేయాలన్నారు తాగునీటి సరఫరాకు 14వ ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రభాకర్‌రావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కుమారి, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



సాయం అందిస్తున్న మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు

ఇరువురికి 'మానవత' ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తాళ్లపూడి

విద్యా వైద్య ఆర్థిక అవసరాల కోసం ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను ఆదుకోవడానికి మానవతా సేవా సంస్థ అన్నివేళలా అందుబాటులో ఉంటుందని ఆ సంస్థ మండల శాఖ అధ్యక్షులు అంకెం సురేష్ అన్నారు. డిగ్రీ చదువుకుంటూ ఉన్నత చదువులకు వెళ్లడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మండలంలోని పెద్దేవం గ్రామానికి చెందిన సిరిపల్లి భారతి అనే విద్యార్థినికి మానవతా విద్యా నిధి నుంచి రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని, పుట్టుకతోనే మానసిక వికలాంగతతో బాధపడుతున్న వేగేశ్వరపురం గ్రామానికి చెందిన శంకాబత్తుల శ్రీదేవి అనే మహిళకు వైద్య, ఆసరా నిమిత్తం రూ.6వేల ఆర్థియ సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమాల్లో సురేష్ తో పాటు సనపల రాజశేఖర్, అప్పన వీర హనుమంతు, టి దోసయ్య, పి దుర్గాప్రసాద్, జి సాయిబాబా, ఎస్ సుబ్బారావు, జోడాల వెంకటేశ్వరరావు, వి. చంద్రయ్య, టి ఎన్ బి గుప్త తదితరులు పాల్గొన్నారు.

నేడు చాగల్లు మండల సమావేశం

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండల పరిషత్ సమావేశం బుధవారం ఉదయం 10:30 గంటలకు ఎంపిపి మట్టా వీరస్వామి అధ్యక్షతన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఎంపిడిఒ నిర్మలకుమారి తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, సొసైటీ సిబ్బంది మండల స్థాయి అధికారులు డివిజన్ అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె కోరారు

పలకలు, పుస్తకాల పంపిణీ

నిడదవోలు : రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు మిడ్ టౌన్ అధ్యక్షులు రాచర్ల చైతన్యబాబు ఆధ్వర్యంలో కలవచర్ల ఎంపిపి స్కూల్లో 70 మంది విద్యార్థులకు పుస్తకాలు, పలకలు, పెన్నులను అందించారు. స్కూల్ సిబ్బందికి కూడా స్టేషనరీ అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కౌన్సిలర్ గాలి రాఘవయ్య, క్లబ్ అడ్వయిజర్ ఇంజే శేఖర్, వైస్ ప్రెసిడెంట్ గుబ్బల సత్యప్రసాద్, క్లబ్ సభ్యులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రామకృష్ణయ్యకు ఘన నివాళి

తాళ్లపూడి : అనేక సమస్యలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయులను ఏకం చేసి సమస్యల నిర్మూలనకు ఎపిటిఎఫ్ ఆవిర్భావంలో ముఖ్య పాత్ర పోషించిన ఉపాధ్యాయ ఉద్యమ నేత సింగరాజు రామకృష్ణయ్య సేవలు మరువలేనివని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు అన్నారు. మంగళవారం గజ్జరం ఉన్నత పాఠశాలలో సంగరాజు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సింగరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దుర్గారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులను ఏకతాటిపై కి తీసుకురావడానికి సింగరాజు చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి.రఘువీరశాస్త్రి కార్యదర్శి, వై.శంకరం పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



పాఠశాలకు ఇన్వెర్టర్, ప్రింటర్ అందజేత

ప్రజాశక్తి-నల్లజర్ల

దూబచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1984-85 పదవ తరగతి విద్యార్థులు పాఠశాలకు రూ.40వేల విలువ చేసే ఇన్వర్టర్, ప్రింటర్‌ను అందించారు. 40 ఏళ్ల తరువాత వారు పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని ఇటీవల నిర్వహించారు. 45 మంది విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చదువుకున్న పాఠశాలకు తమ వంతు సహకారాన్ని అందించాలని వారు తలిచారు. అనుకున్నదే తడవుగా గత సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి, జ్ఞాపికలను ఆగస్టు 15న అందించారు. ఆ సందర్భంలో పాఠశాల ఉపాధ్యాయుడు బొందల శ్రీనివాసరావు పాఠశాలలో విద్యుత్ అంతరాయం వల్ల ఆఫీసు నిర్వహణకు ఇబ్బంది కలుగుతుందని కంప్యూటర్ ప్రింటర్ పనిచేయడం లేదని కాబట్టి ఇన్వర్టర్, ప్రింటర్ అందిస్తే పాఠశాలకు ఉపయోగకరంగా ఉంటుందని కోరారు. స్పందించిన వారు వెంటనే ఇన్వర్టర్, కంప్యూటర్ ప్రింటర్‌ను మంగళవారం ప్రధానోపాధ్యాయురాలు బి.సుమతికి అందించారు. ఇదే బ్యాచ్ కు చెందిన ప్రస్తుతం లెక్కల ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న కాంతకుమారి పాఠశాల విద్యార్థులకు అవసరమైన సుమారు 20 జతల స్పోర్ట్స్ యూనిఫామ్ అందిస్తానని ముందుకు వచ్చారు. మరో విద్యార్థి కమల పాఠశాలకు రెండు ఫ్యాన్‌లు అందిస్తానని తెలిపారు. ఈ ప్రాంతంలో సుపరిచితులైన రిటైర్ ఉపాద్యాయులు గుదే జార్జి మాస్టారి జ్ఞాపకార్థం ఇదే బ్యాచ్ కు చెందిన వారి కుమారులు శ్యామ్, సుదీర్లు కలిసి తమ నాన్నగారి జ్ఞాపకార్థం పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి నగదు బహుమతి అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూరపాటి శేషారావు, గుదే శ్యామ్, దొబ్బిడి సుందరరావు, చవాకుల ధర్మరాజు, మొండ్రు జయలక్ష్మి, కాంత కుమారి, శ్రీనివాసరావు, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. దాతలకు హెచ్ఎం సుమతి, ఎస్ఎంసి చైర్మన్ కె.రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రింటర్, ఇన్వెర్టర్‌ను అందిస్తున్న పూర్వ విద్యార్థులు

ఇళ్ల నిర్మాణంలో జాప్యం తగదు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక రూపొందించడం ద్వారా గృహ నిర్మాణ పనులు చేపట్టి వేగవంతం చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. మంగళవారం పిఎంఎవై, గృహ నిర్మాణ పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గృహ నిర్మాణ లక్ష సాధనలో నిర్ణాయక పాత్ర, సరైనా ప్రణాళికా బద్ధంగా పనులు చేపట్టడం ద్వారా మాత్రమే సాధ్యం అవుతుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాల మేరకు పనులు చేపట్టాలని, విధి నిర్వహణలో స్తబ్దతగా ఉంటే ఎలా? అని ప్రశ్నించారు. నిర్దేశించుకున్న హౌసింగ్ పనులకి ఉపాధి హామీ పని దినాలను అనుసంధానం చేసే దిశలో ఎపిఒలతో సమావేశాలు నిర్వహించడం, జాబ్ కార్డు లేని వారికి వాటిని కల్పించడం పై చొరవ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద పని దినాలు కల్పన, ఆ రోజులకు వేతనం, మెటీరియల్ కంపోనెంట్ కింద ముడిసరుకు, అదనపు రుణ సౌకర్యం కల్పించాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో హౌసింగ్ నిర్మాణాల కోసం అదనపు రుణ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ హౌసింగ్ లే అవుట్ స్థానిక సంస్థలు ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. లేఔట్లలో ఇళ్లు నిర్మించిన లబ్దిదారులకు రేషన్ కార్డు మార్పు, విద్యుత్తు కనెక్షన్, త్రాగునీటి సరఫరా తదితర సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ ఆర్.కృష్ణాయక్, డిఆర్‌డిఎ పీడీ మూర్తి పాల్గొన్నారు

నేరాలు ఘోరాలు

గంజాయిని పరిశీలిస్తున్న పోలీసులు

260 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - నల్లజర్ల

అనంతపల్లి టోల్ ప్లాజా వద్ద మంగళవారం 260 అరవై కేజీల గంజాయి నల్లజర్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు జగ్గంపేట నుంచి చెన్నయ్‌కు ఐసర్ వ్యాన్‌లో గంజాయిను తరలిస్తుండగా పోలీసులకు అందిన పక్కా సమాచారంతో టోల్ ప్లాజా తనిఖీలు నిర్వహించారు. నలుగురు వ్యక్తులతో పాటు వ్యాన్‌ను, ఎస్కార్ట్‌గా ఉపయోగించిన ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని సిఐ నక్కా శ్రీనివాస్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో రైతుకు తీవ్రగాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని చొల్లంగి జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక రైతు తీవ్ర గాయాల పాలయ్యారు. చొల్లంగి పప్పుల మిల్లు ప్రాంతానికి చెందిన నీలపాల వీరవెంకట సత్యనారాయణ పాలు తీసేందుకు సైకిల్‌పై చొల్లంగి గోడౌన్ ప్రాంతంలోని మకాం వద్దకు వెళుతుండగా కాకినాడ వైపు వెళ్తున్న ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రైతు తలకు బలమైన గాయమైంది. మాజీ ఎంపిపి మందాల గంగ సూర్య నారాయణ గాయాలతో ఉన్న రైతును కాకినాడ జిజి హెచ్‌కు తరలించారు. కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సారా బట్టీపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని జె.కొత్తూరు గ్రామ శివారులో నిర్వహిస్తున్న సారా బట్టిపై స్థానిక ఎస్ఐ టి.రఘునాథరావు ఆధ్వర్యంలో మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 600 లీటర్ల బెల్లపు ఓటును ధ్వంసం చేశారు. సారా తయారీకి పాల్పడుతున్న కేసుబోయిన వీర్రాజును అరెస్టు చేసి, అతని నుంచి 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. నిందుతుడిని కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఐ.పోలవరం

మురమళ్ళ గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న కొత్త మురమళ్ల వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇవి: మురమళ్ల నుంచి కేశనకుర్రుకు ద్విచక్రవాహనంపై వెళుతున్న గాదిరాజు రాజంరాజు(65)ను వెనుక నుంచి బొలెరో వ్యాన్ ఢీ కొంది. ఈ ప్రమాదంలో రాజంరాజుకు తలకు గాయంకావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈఘటనపై ఐ.పోలవరం ఎస్ఐ జె.భానుప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-రామచంద్రపురం

'మీకు తెలుసా' అనే వినాదంతో ఎయిడ్స్ పై అవగాహనా సదస్సును ద్రాక్షారామం ఎస్‌వి.డిగ్రీ కళాశాల్లో మంగళవారం నిర్వహించారు. ఎపి ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ ఆదేశాల మేరకు ఏరియా ఆసుపత్రి రామచంద్రపురం ఐసిటిసి, జన కళ్యాణి వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. హెచ్ఐవి ఎయిడ్స్, లైంగిక వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ గీతాంజలి మాట్లాడుతూ హెచ్ఐవి ఎన్ని విధాలుగా వస్తుంది దాని నివారణ చర్యలు గురించి తెలియజేశారు. లైంగిక వ్యాధులకు సంబంధించిన కౌన్సిలర్ నాగు మాట్లాడుతూ లైంగిక వ్యాధుల లక్షణాలు చికిత్స విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, కరెస్పాండెంట్ సోమేశ్వరరావు, దొరబాబు, లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అందించే ఆయిల్‌పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. అంకంపాలెం గ్రామంలో మంగళవారం ఎపి ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. కపిలేశ్వర పురానికి చెందిన సర్వే సాయి ఎడిబుల్ ఆయిల్స్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ జిఎమ్ పి.వీరభద్రరావు, అధికార ప్రతినిధులు, ఉద్యాన శాఖ అధికారులు రైతులకు ఆయిల్ పామ్ సాగు ఉపయోగాలు మార్కెటింగ్ తదితర అవకాశాలు గురించి వివరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల వరి, అరటి తదితర పంటలు తరచూ పంట నష్టానికి లోనై రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు. ఇటువంటి సందర్భంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి సందర్భంలో రైతులకు ఆయిల్ పామ్ సాగు మంచి అవకాశంగా కనిపిస్తుందన్నారు. కార్యక్రమం లో ముదునూరి వెంకటరాజు, ముత్తాబత్తుల రాజు, కరుటూరి నరసింహారావు, ముళ్ళపూడి భాస్కరరావు, కరుటూరి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

స్థానిక ఎంజిఆర్ జూనియర్ కళాశాల్లో తెలుగు భాషా దినోత్సవం కళా సాహితి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పిటిఎమ్ అధ్యక్షులు డాక్టర్ పుల్లెపు వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. తెలుగు భాషాభివృద్ధి కోసం గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన కృషి గురించి ఆహ్వానితులు ప్రసంగించారు. వివిధ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు రవీంద్ర విద్యా సంస్థల అధినేత పొత్తూరి లక్ష్మీ శ్రీనివాసన్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళా సాహితి ప్రధాన కార్యదర్శి పివిఎస్.వర్మ, గౌరవ అధ్యక్షులు విత్తనాల వరప్రసాదరావు, ఎస్.అబ్బులు, పి.విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి మత్తులో యువత

ప్రజాశక్తి - తుని రూరల్

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది రోజుల్లోనే గంజాయి రవాణా, అమ్మకాలపై ఉక్కు పాదం మోపుతామని సిఎం చంద్రబాబు, హోంమంత్రి వంగలపూడి అనిత ప్రకటించారు. అయితే అధికారులు మాత్రం మొద్దు నిద్రను వీడటం లేదు. పట్టణాల్లోనూ, పల్లెల్లోనూ యువత కార్పొరేట్ సంస్కృతిని అలవర్చుకుని మాదకద్రవ్యాలకు బానిసలై పోతున్నారు. ఆటపాటలతో అల్లారి ముద్దుగా ఉండే పల్లెలు, పట్టణాలు నేడు గంజాయి వాసనలతో సహవాసం చేస్తున్నాయి.

పట్టణంలో గంజాయి మత్తులో హల్‌చల్ చేస్తున్న యువకుడు

తుని పట్టణంలో ఇంజనీరింగ్, పారిశ్రామిక శిక్షణా సంస్థలు, విద్యాసంస్థలు అధికంగా ఉండడంతో గంజాయి చిల్లరి అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయి. యువతే లక్ష్య చేసుకుని గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు అమ్మకాలు సాగిపోతున్నాయి. 19 నుంచి 25సంవత్సరాల మధ్య గల యువత గంజాయి సేవించి మత్తు మత్తుకు బానిసలైపోతున్నారు. సోమవారం తుని ప్రధాన కూడలిలో గంజాయి మత్తులో ఉన్న యువకుడు బట్టలు విప్పి పెద్ద పెద్ద అరుపులు కేకలు వేస్తూ, రోడ్డుపై వెళుతున్న వారితో వాగ్వాదానికి దిగాడు. చంపేస్తానంటూ బెదిరిస్తూ అలజడి సృష్టించాడు. మత్తులో ఉన్న యువకుడిని పట్టుకుని స్థానికులు ఆసుపత్రిలో చేర్చారు. రోడ్డు, రైలు మార్గాల గుండా పెద్దఎత్తున గంజాయి తరలి పోతూనే ఉంది. హైదరాబాద్, చెన్నైతోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు తుని హైవే మీదుగా గంజాయి అక్రమ రవాణా యథేచ్ఛగా సాగి

గంజాయితో పట్టుబడిన యువకుడు(ఫైల్‌ఫొటో)

పోతుంది. ఏజెన్సీ ప్రాంతాలైన చింతపల్లి, సీలేరు, జికె గూడెం, నర్సీపట్నం మీదగా కోటనందూరు, తుని టౌన్, రూరల్ పరిసరాల్లో హైవేను ఆనుకుని గంజాయి అక్రమ రవాణా సాగుతుందనే విమర్శలు సర్వత్రా విన్పిస్తున్నాయి. ఇప్పటికైనా పోలీసులు గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి, యువత భవిష్యత్‌ను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

జెసి చిన్నరాముడును సత్కరిస్తున్న గుబ్బల రాంబాబు

జెసిని కలిసిన స్వర్ణాంధ్ర రాంబాబు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమితులైన ఎస్.చిన్నరాముడుని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్లోని జెసి ఛాంబర్‌లో ఆయనను కలిసి శాలువాతో సత్కరించి, అభినందించారు. స్వర్ణాంధ్ర వృద్ధుల ఆశ్రమం ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆయనకు వివరించారు. అలాగే స్వర్ణాంధ్ర ఆశ్రమాన్ని ఒకసారి సందర్శించాలని విజ్ఞప్తి చేశారు. జెసిని కలిసిన వారిలో ప్రముఖ వ్యాపారవేత్త, బిసి నాయకులు కొండేటి. భీమారావు, మార్గాని చంటిబాబు, సర్వారాయుడు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక వెలుగు కార్యాలయం వద్ద మంగళవారం ప్రకృతి వ్యవసాయ డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ జె.యెలియజర్ ఆధ్వర్యంలో ఎడిఎ, ఎఒలకు అవగాహన కార్యక్రమం జరిగింది. పచ్చదనం, జీవ వైవిధ్యం, పంట వైవిధ్యం వ్యవసాయంలో పశువుల అనుసంధానం, జీవ ఉత్ప్రేరకాల వాడకం, దేశ విత్తనాలు వాడకం వంటి అంశాలపై వివరించారు. ఘన, ద్రవ జీవామృతం, పంచగవ్య, పుల్లటి మజ్జిగ, కోడిగుడ్లు, నిమ్మరసం ద్రావణం గురించి వివరించారు. సాయిల్, వాటర్ మేనేజ్‌మెంట్ విధానంపైనా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ గంగాధర్, ఎఒ ఆర్.శ్రీరామ్, విఎఎలు, విహెచ్‌ఎలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

ఘనంగా దినేష్‌రాజు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు తనయుడు దినేష్ రాజు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేకు కట్ చేసిన అనంతరం మున్సిపల్ సెంటర్‌లోని అన్న క్యాంటీన్, దర్గా సెంటర్‌లోని మన ఇల్లు ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజా సూరిబాబు రాజు, రంది సత్యనారాయణ, తూతిక రాజు, కందుల విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

పద్దాలమ్మను దర్శించుకున్న చినరాజప్ప

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కట్టమూరు గ్రామంలో పశువుల ఆసుపత్రి సమీపంలో ఉన్న పద్దాలమ్మను ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబురాజు, సామర్లకోట మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ గోలి దొరబాబు, అడబాల కుమారస్వామి, యార్లగడ్డ చిన్ని, కర్రి వెంకటరమణ, బడుగు శ్రీకాంత్, టిడిపి కట్టమూరు అధ్యక్షులు మేడిది శ్రీనివాస్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'కోటిపల్లి' రైల్వే లైన్‌పై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం కలెక్టరేట్లో కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ ప్రాజెక్ట్ అలైన్మెంట్ మీద జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ ప్రాజెక్టులో భాగంగా గౌతమి వైనతేయ వశిష్ట నదులపై వంతెన నిర్మాణాలపై ముందుకెళ్లాలని రైల్వే అధికారులకు సూచించారు. కోటిపల్లి - మాగం వరకు రైల్వే లైన్ అలైన్మెంట్లో ఉన్న భూమిని డిసెంబర్ చివరి నాటికి రైల్వే అధికారులకు అప్పగిస్తామని, రైల్వే అధికారులు టెండర్ పనులు మొదలు పెట్టాలన్నారు. అమలాపురం నుంచి రాజోలు వరకు ప్రస్తుత రైల్వే లైన్ అలైన్మెంట్ ఉన్న గ్రామాలలో పంచాయతీ సెక్రటరీ, విఆర్ఒ, గ్రామ సర్వేయర్, వ్యవసాయ సహాయకులు, ఇతర సంబంధిత శాఖల క్షేత్రస్థాయి సిబ్బందితో గ్రామానికో బందాన్ని నియమించి ఆయా గ్రామాలలో రైల్వే ప్రాజెక్ట్ నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలను గుర్తించి 14 రోజుల్లో నివేదిక సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు కూడా తమ శాఖల వారీగా ఉన్న ఇబ్బందులను గుర్తించి నివేదిక ఇవ్వాలన్నారు. అందరి ఆమోదయోగ్యంతో సమస్యలను పరిష్కరిస్తూ రైల్వే లైన్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపడతారన్నారు. ఈ సందర్భంగా రైల్వే అధికారులు గౌతమి నదిపై నిర్మిస్తున్న వంతెన అయినవిల్లి మండలంలో ల్యాండింగ్ పాయింట్ వద్ద భూమి విషయంలో ఎదురవుతున్న సమస్యలను కలెక్టర్ దష్టికి తీసుకు రాగా సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా జెసి టి.నిషాంతి, సౌత్ సెంట్రల్ రైల్వే డిప్యూటీ సిఇఒ పివివి.సత్యనారాయణ, అమలాపురం, కొత్తపేట ఆర్‌డిఒలు జి.కేశవ వర్ధన్ రెడ్డి, జివివి.సత్యనారాయణ, ఒఎన్‌జిసి, గెయిల్, మోర్త్ ప్రతినిధులు, జిల్లా అధికారులు, సంబంధిత మండలాల తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-అమలాపురం

వానపల్లి గ్రామసభలో ముఖ్యమంత్రికి అందిన అర్జీల నాణ్యతతో పరిష్కరించే దిశగా అధికారుల చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం అమలాపురం కలెక్టరేట్లో వానపల్లి గ్రామ సభలో ముఖ్యమంత్రికి అందిన ఫిర్యాదుల ను పరిష్కరించే అంశంపై అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి మాట్లాడుతూ.. వానపల్లి గ్రామసభలో వివిధ సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి కి సుమారు 391 ఫిర్యాదులు అందాయన్నారు. వీటన్నిటిని నాణ్యతతో ఎస్ఎల్ఎ పీరియడ్ లోపు పరిష్కరించాలన్నారు. ఒక ఫిర్యాదును పరిష్కరించేటప్పుడు ఆ ఫిర్యాదును పరిష్కరించగలిగితే ఎలా పరిష్కరించగలం ఎన్ని రోజుల్లో పరిష్కరించగలం అని , ఆ ఫిర్యాదును పరిష్కరించలేని పక్షంలో అందుకు గల ఖచ్చితమైన కారణాలను వివరిస్తూ సంబంధిత అధికారులు స్పీకింగ్ ఆర్డర్ ను హెచ్ సీ ఎం ప్రజావేదిక గ్రీవెన్స్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులో ఆర్థికపరమైన అంశాలు ఉన్న యెడల సంబంధిత శాఖల కార్యదర్శులకు సమస్యను వివరిస్తూ డెమి అఫీషియల లెటర్స్ ను జిల్లా కలెక్టర్ ద్వారా పంపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 391 ఫిర్యాదుల్లో ఇప్పటివరకు 49 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. కార్యక్రమంలో కొత్తపేట ఆర్‌డిఒ జివివి.సత్యనారాయణ, పీడీ డిఆర్‌డిఎ డాక్టర్ శివ శంకర్ ప్రసాద్, పీడీ డ్వామా మధుసూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మదన్మోహన్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-ఆలమూరు

ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి కృషి చేస్తానని అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ అన్నారు. మండలంలోని కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరిందని నూతన భవనం నిర్మించాలని కోరుతూ ఆలమూరు ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ గుణ్ణం వీర్రాజు, జాయింట్ సెక్రెటరీ గారపాటి త్రిమూర్తులు అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎంపీ హరీష్ మాధుర్ ను ఆయన కార్యాలయంలోకలుసుకొని వారు వినతి పత్రం అందజేశారు. వివరాలన్నీ పరిశీలించి ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ హరీష్ హామీ ఇచ్చినట్లు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మంగళవారం తెలిపారు. ఇప్పటికే కళాశాల నూతన భవన నిర్మాణం, అభివృద్ధి నిమిత్తం స్థానిక ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ఉన్నతాధికారులను కలిసి కృషి చేస్తున్నారని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గుర్తు చేశారు.

విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తున్న నిర్వాహకులు

ముగిసిన జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

వన్నెచింతలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గుబ్బల నాగ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన మంగళవారం జాతీయ అంతరిక్ష దినోత్సవ ముగింపు వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా పాల్గొన్న డిఇఒ ఎం.కమల కుమారి, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ ఎ.మధుసూదన్ రావులు మాట్లాడుతూ సైన్స్ తోనే నాగరికత మరింత అభివృద్ధి సాధించిందని,అన్నారు. విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనలకు పదును పెట్టాలన్నారు. ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త యాళ్ళ శివప్రసాద్ మాట్లాడుతూ అంతరిక్ష ప్రయోగాలలో భారతదేశం ప్రపంచ దేశాల సరసన నిలిచిందన్నారు. జిల్లా సైన్స్ అధికారి గిరిజాల వెంకట సత్య సుబ్రహ్మణ్యం, సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు, ఎపిఒ డాక్టర్ ఎంఎకె. భీమారావు తదితరులు మాట్లాడారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. అలాగే జిల్లా స్థాయిలో వారధి పోటీ పరీక్షల్లో భాగంగా వ్యాసరచన, వక్తృత్వం పోటీలను నిర్వహించి విజేతలను ప్రకటించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా అడబాల నరసింహారావు, వరద శ్రీనివాస్, సుబ్బరాయ శర్మ తదితరులు వ్యవహరించారు. ఉపాధ్యాయులు ఎస్.రాజేశ్వరి, పి.శ్రీ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.173/2023

Between:

దౌర్ల జయ మరియు వగైరాలు ...వాదులు

మరియు

దౌర్ల రోస్‌మేరి మరియు వగైరాలు ...ప్రతివాదులు

To ప్రతివాదులు:

D2: Dowrla Magdaleni @ Snehitha, D/o. లేటు నెల్సన్, వయస్సు 56 సంIIలు, డో.నెం. 3-25-66/ఎ, వార్డు నెం.6, వినాయక గుడి వద్ద, రేచర్లపేట, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ జిల్లా.

D3: Dammu Sathibabu, S/o. Not known, వయస్సు 54 సంIIలు, డో.నెం.3-8-35, గుర్రాలవారి వీధి, వార్డు నెం.7, రేచర్లపేట, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు దావాలో 2వ మరియు3వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.**30-08-2024** సంIIరం తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం **10.30** నిIIలకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలియపర్చుకో వలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

K. జాన్ జోసఫ్

అడ్వకేట్, వెంకటరత్నాపురం, కాకినాడ

సెల్: 7702946663

WEST GODAVARI INSTITUTE OF SCIENCE AND ENGINEERING

An AUTONOMOUS Institution

(Approved by AICTE, New Delhi and Affiliated to JNTUK, Kakinada)

An ISO 9001 : 2015 Certified College, Accredited by NAAC

Avapadu, Prakasaraopalem, Nallajerla Mandal, E.G.Dist., A.P. - 534 112.

E-mail : principal.wise@gmail.com, Website : www.wise.a.cin

SPOT ADMISSIONS:

B.Tech Lateral Entry (CSE, AI & DS, ECE & Mech)

Candidates who have qualified in AP-ECET-2024 or passed Diploma/ B.Sc. Examination with 45% and above (OC), 40% and above (BC/ SC/ ST) are to be considered. The eligible students may report with all original certificates on or before 29-08-2024 @ 10 A.M. as per the guidelines given by Chairman, APSCHE.

Cont: 9951277789, 9603277789

Sd/- Principal

అల్లుకుపోయిన నిర్లక్ష్యం

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ శివారు పాత పెద్దాపురం వెళ్లే రహదారి వీధిలో విద్యుత్ స్తంభాన్ని పిచ్చి పాదులు అల్లుకుపోయి ప్రమాదకరంగా మారాయి. ఈ రహదారిలో నిత్యం పశువులు, ప్రజలు తిరుగుతుంటారని, పిల్లలు సైతం ఇదే ప్రాంతంలో వివిధ రకాల ఆటలు ఆడుకుంటారని విద్యుత్తు వైర్ల నుంచి తీగల ద్వారా నేలపై ఉన్న తుప్పలు, పిచ్చి మొక్కలకు విద్యుత్తు ప్రవహిస్తే పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు తక్షణమే సంబంధిత శాఖ అధికారులు స్పందించి విద్యుత్ తీగలను

విద్యుత్ స్తంభాన్ని అల్లుకుపోయిన లతలు

అల్లుకుపోయిన తీగలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

స్వచ్ఛమైన మంచినీరు అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. మంగళవారం ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామంలో రూ.40.70 కోట్లతో చేపట్టే ఇంటింటికి పైపులైన్, రక్షిత మంచినీటి ట్యాంకు నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి వసతిని కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఇంటింటికీ పైపులైన్ ద్వారా తాగునీటి సరఫరా త్వరలోనే అందుబాటులోకి వస్తుందన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ సత్యప్రభ

అలాగే గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, సిసి రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వసతిగృహాన్ని తనిఖీ చేసిన అధికారులు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని ఆనూరు గ్రామంలోని జిఎంసి వసతి గృహాన్ని ఐసిడిఎస్ సిడిపిఒ జి.ఉష, జిల్లా బాలల ప్రొటెక్షన్ ఆఫీసర్ జె.విజయ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు హాస్టల్లో ఉన్న బాలుర ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి కల్పిస్తున్న సదుపాయాలు, అందిస్తున్న ఆహారం అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

విధుల్లో అప్రమత్తత అవసరం

ఇసుక స్టాక్ పాయింటును పరిశీలిస్తున్న ఆర్‌డిఒ సీతారామారావు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఇసుక స్టాక్ పాయింట్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆర్‌డిఎ జె.సీతారామారావు ఆదేశించారు. మంగళవారం ఆయన ఎడిబి రోడ్డు సమీపంలోని ఇసుక స్టాక్ పాయింట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్టాక్ పాయింట్ ఇసుక నిలవల వద్ద డ్యూటీలో ఉన్న రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బందిని ఇసుక నిలవలు, పంపిణీ ,ప్రస్తుత పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహశీల్దార్ టి.కాంతారావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

In the Court of the Ist Additional Senior Civil Judge at Kakinada

H.M.O.P. No.412/2023

Between:

Singineedi Jyothi ***...Petitioner***

AND

Singineedi Subrahmanyam ***...Respondent***

To:

Singineedi Subrahmanyam, S/o. Adinarayana, aged 35 years, Mason, D.No. 2-17/1, Near Union Bank of India, A.P., Trayam - 533006, Peddapudi Mandalam, Kakinada District.

పై నెంబరు పిటీషనులో పిటీషనరు విడాకులు కొరకు రెస్పాండెంటు అయిన మీపై పిటిషన్ దాఖలు చేసినారు. రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. **11-9-2024 తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గంII 10.30 నిIIలకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.

డి.సుబ్రహ్మణ్యం

వి.వి.ఎస్.ఎల్.కిరణ్

ఎం.ధనుంజయరావు

అడ్వకేట్స్, సుభద్రా ఆర్కేడ్

కాకినాడ, సెల్: 98497 15132

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా. నాక్లయింట్ శ్రీ " వింటి శ్రీరామకృష్ణ " తండ్రి వింటి దుర్గారావు గార్కి కోరుమిల్లి గ్రామంలో గల డాక్యుమెంటు నెం.**8635 / 2024** శెటిల్‌మెంట్ దస్తావేజు పొందియున్నారు.

సదరు ఆస్తిని వెరిటాస్ ఫైనాన్స్ ప్రవేటు లిమిటెడ్ రామచంద్రాపురం బ్రాంచ్ నందు ఋణం తీసుకొనుచున్నారు. సదరు ఆస్తికి సంబందించి లింక్ డాక్యుమెంటు జరిజినల్ రిజిస్టర్ దస్తావేజు నెం.**1653 / 2017 (05/07/2024)** ఈ డాక్యుమెంట్ జిరాక్స్ నిమిత్తం కోరుమిల్లి ఇంటి దగ్గరి నుండి రామచంద్రాపురం వచ్చే దారిలో పడిపోవడం జరిగింది. వెరిటాస్ ఫైనాన్స్ ప్రవేటు లిమిటెడ్ రామచంద్రాపురం బ్రాంచ్ నుండి నాక్లయింట్ ఋణాన్ని వినియోగించుకుంటున్నారు. జరిజినల్ లింక్ డాక్యుమెంటు పోయిన దృష్ట్యా ప్రత్యామ్నాయంగా శెటిల్‌మెంట్ దస్తావేజు 8635 / 2024 ఒరిజినల్ డాక్యుమెంట్స్ సదరు బ్రాంచ్‌కు అవసరమైన అన్ని డాక్యుమెంట్సుతో పాటు డిపాజిట్ చేస్తున్నారు. కావునా ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు ఒరిజినల్స్ డాక్యుమెంట్స్ కానుకొన్న లేదా పైన తెలిపిన నా క్లయింట్ చిరునామాకు వాపస్ చేయగలరు. ఇంకనూ తెలియచేయునది ఏమనా ఈ డాక్యుమెంట్స్ దొరికిన వారు ఎవరైనా వాటిని వినియోగించిన ఎడల చట్ట విరుద్ధముగ మరియు వారిపై అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడును. కావునా ఈ ప్రకటన జారీ చేయడమైనది.

ఎస్. తాతారెడ్డి

అడ్వకేట్/నోటరీ

రాజమచంద్రాపురం — రామచంద్రాపురం

27-08-2024 — 9866960337

మహారాజశ్రీ పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

సి.ఎమ్.ఎ.2 / 2023

బిట్వీన్:

పీతల లక్ష్మీ వగైరాలు **...అప్పిలెంట్స్/వాదులు**

మరియు

నేతల జనార్ధనరావు వగైరాలు **...రెస్పాండెంట్స్/ప్రతివాదు**

2వ రెస్పాండెంట్:

నేతల రవితేజ s/o జనార్ధనరావుc/oవరసాల శేషారావు, వయస్సు 32 సంIIలు, బ్యాంక్ ఉద్యోగి, డో.నెం.1-2-84, ఎస్.సి.పేట, అగ్రహారం, పిఠాపురం, పిఠాపురం జె.సి.జె.సిలిమిట్స్, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

5వ రెస్పాండెంట్:

గంటా కమలావతి వై/o (లేటు) అప్పారావు, వయస్సు 68సంIIలు, డో.నెం.4-129/1, కృపానిలయం, శ్రీనివాసనగర్, వాకలపూడి, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జె.సి.జె.సి.లిమిట్స్, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు పిటీషన్ సిఎమ్ఎ 2/2023 నందు శ్రీ కోర్టువారు 2వ రెస్పాండెంట్ & 5వ రెస్పాండెంట్స్‌కు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండి త్రిప్పి పంపించి వేయుచున్నందున ఇందుమూలముగా ఈ ప్రకటన ద్వారా శ్రీ పై కోర్టు వారు జారీ చేసిన నోటీసు ప్రకారంగా 2వ రెస్పాండెంట్/2వ ప్రతివాది మరియు 5వ రెస్పాండెంటు/5వ ప్రతివాది హాజరు నిమిత్తం ది.**02-09-2024** సంIIరం తేదీన వాయిదా ఉన్నది. ది **02-09-2024** తేదీ ఉదయం **10.30** నిIIలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని న్యాయవాది కృతంగా గాని హాజరు కావలెను. అట్లు కాని యెడల పై నెంబరు పిటీషను మీ పరోక్షమున తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో//

రెడ్డిపల్లి సీతన్న,

కె.నారాయణరెడ్డి

అడ్వకేట్స్, పిఠాపురం.

9848562162

In the Court of the Principal Junior Civil Judge at Kakinada

O.S. No. 123/2020

Between:

Gandi Anjaneyamma @ Anjamma ***...Plaintiff***

AND

Yerneedi Simhadri and others ***...Defendants***

To:

D-4: Gandi Appayyamma, W/o. Satyam, aged 40 years, Hindu, House wife, R/o. D.No. 20-3, Ramalayam peta, G.Vemavaram Village, Tallarevu Mandal.

D-8: Yerneedi Lakshmi, D/o. Chinna Appa Rao, aged 56 years, House wife, R/o. D.No. 20-2, G.Vemavaram Village, Tallarevu Mandal.

పై నెంబరు దావాలో 4వ మరియు 8వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు దావా సమన్లు పంపిన మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 30-8-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గంII 10.30 నిIIలకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా: 30-8-2024

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

AYALURI VENKATA RAMA RAO

Advocate, D.No. 3-61/1,

Driver's Colony, Indrapalem

Kakinada, Cell: 98480 93083

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం

I.P.No.77 / 2018

I.A.No. 607 / 2023

I.A.No. 609 / 2023

I.A.No. 610 / 2023

Between:

1. Sitti Venkata Reddy (died)
2. Dwarampudi Venkata Reddy and 5 others

...Petitioners

AND

1. Chinnam Veera reddy
2. Kovvuri Satti Reddy (died)
3. Kovvuri Adilakshmi, W/o Late Stti Reddy,Hindu, aged 50years, Housewife, C/o Padala saiamma, R/o Seshgiriraopeta, Anaparthi
4. Kovvuri Venkata Sai Annapurna, D.o late Satti Reddy, Hindu, aged 25 years,do,do
5. Kovvuri Padma Vishali, D/o late Satti Reddy, Hindu, aged 22 years,. do,do
6. Kovvuri Seethayamma, W/o late Veeraddy, Hindu, aged 70 years, do,do

3,4,5,6, ...Respondents

పై నంబరు పిటీషన్‌లో 3,4,5,6,రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకొంకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. **06-09-2024** సంIIరం తేదీ ఉదయం **10.30** నిIIలకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

డి.విక్టర్‌బాబు,వి.రాజేశ్వరి

రాజమండ్రి — అడ్వకేట్స్

26-08-2024 — రాజమండ్రి